ChimataMusic.com

# కొమ్మకొమ్మకో సన్నాయి.. కోటి రాగాలు ఉన్నాయి..

**చిత్రం: గోరింటాకు** (1979)

**పాడినవారు:** S P **బాలు**, P **సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం:** K V **మహదేవన్**

---

**పల్లవి:**

కొమ్మకొమ్మకో సన్నాయి.. కోటి రాగాలు ఉన్నాయీ..
ఏమిటీ మౌనం?? ఎందుకీ ధ్యానం??
ఏమిటీ మౌనం?? ఎందుకీ ధ్యానం??

కొమ్మకొమ్మకో సన్నాయి.. కోటి రాగాలు ఉన్నాయీ..
మనసులో ధ్యానం.. మాటలో మౌనం!!
మనసులో ధ్యానం.. మాటలో మౌనం!!

**చరణం 1:**

మనసు మాటకందని నాడు.. మధురమైన పాటౌతుంది..
మధురమైన వేదనలోనే.. పాటకు పల్లవి పుడుతుంది..

మనసు మాటకందని నాడు.. మధురమైన పాటౌతుంది..
మధురమైన వేదనలోనే.. పాటకు పల్లవి పుడుతుంది..

పల్లవించు పడుచుదనం.. పరుచుకున్న మమతలు చూడు

పల్లవించు పడుచుదనం.. పరుచుకున్న మమతలు చూడు
పసితనాల తొలివేకువలో.. ముసురుకున్న మబ్బులు చూడు

అందుకే ధ్యానం.. అందుకే మౌనం!!
కొమ్మకొమ్మకో సన్నాయి!!

## చరణం 2:

కొంటె వయసు కోరికలాగా.. గోదారి ఉరకలు చూడు..
ఉరకలేక ఊగిసలాడే.. పడవకున్న బంధం చూడు..

కొంటె వయసు కోరికలాగా.. గోదారి ఉరకలు చూడు..
ఉరకలేక ఊగిసలాడే.. పడవకున్న బంధం చూడు..

ఒడ్డుతోనో, నీటి తోనో.. పడవ ముడి పడి ఉండాలి!!
ఎప్పుడే ముడి ఎవరితో పడి.. పడవ పయనం సాగునో మరి??

అందుకే ధ్యానం.. అందుకే మౌనం!!
అందుకే ధ్యానం.. అందుకే మౌనం!!

కొమ్మకొమ్మకో సన్నాయి.. కోటి రాగాలు ఉన్నాయీ..
ఏమిటీ మౌనం?? ఎందుకీ ధ్యానం??
మనసులో ధ్యానం.. మాటలో మౌనం!!

కొమ్మకొమ్మకో సన్నాయి!!